


HAPPY Birthday CM Sir

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


రంగారెడ్డి
3 జిల్లా వార్తలు
శనివారం 8 నవంబరు 2025



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి

జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ పునర్నిర్మాణంలో దశ దిశ మార్చడానికి అహర్నిశలు పరితపిస్తున్న
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశా జ్యోతి
మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి
స్ఫూర్తి తో కల్వకుర్తి నియోజకవర్గం లో విద్య వైద్యం ఉపాధి రంగాలలో
మెరుగైన జీవన ప్రమాణాలు అందుకునేందుకు ఐక్యత ఫౌండేషన్
అన్ని వేళల్లో అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నాం



ఐక్యత ఫౌండేషన్ - కల్వకుర్తి నియోజకవర్గం

సుంకిరెడ్డి – ఐక్యత విద్యా భరోసా

- సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో రక్షిత త్రాగునీటికి మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటు
- గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు సొంత నిధులతో మరమ్మతులు
- బెంచీలు,కుర్చీలు మరియు క్రీడా సామగ్రి పంపిణీ
- సొంత నిధులతో విద్యా వాలంటీర్ల నియామకం
- విద్యార్థులకు లాప్టాప్ ల పంపిణీ
- 5వేల మంది పదో తరగతి విద్యార్థులకి స్కాన్ అండ్ లెర్న్ పాఠ్య పుస్తకాల పంపిణీ
- ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లే నిరుపేద విద్యార్థులు ఆర్థిక సహాయం

సుంకిరెడ్డి – ఐక్యత ఆరోగ్య భరోసా

- ఉచిత అంబులెన్స్ సేవలు - ఇప్పటివరకు 7460 మందికి లబ్ధి
- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో మండలాల వారిగా ఉచిత కంటి వైద్య శిబిరాల ఏర్పాటు..
- ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 13 వేల మందికి పైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ
- 8256 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ..
- 426 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

సుంకిరెడ్డి – ఐక్యత ఉపాధి భరోసా

- ప్రతి మండలంలో ప్రజలకు అందుబాటులో ఐక్యత కార్యాలయాలు
- 2023 స్కిల్ సెన్సెస్
- నిరుపేద నిరుద్యోగ యువత కోసమై భోజన వసతితో కూడిన ఉచిత కోచింగ్
- నియోజక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకై ప్రతి సంవత్సరం మార్చి 25 న మెగా జాబ్ మేళా
- మహిళ జాబ్ మేళా ల ద్వారా 200 మందికి పైగా మహిళలకు ఉద్యోగాలు
- ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు
- నిరుద్యోగుల ఆలోచనలు పంచుకునేందుకు ప్రతి మండలంలో నిరుద్యోగవాణి ఐక్యత భరోసా కార్యక్రమాలు
- పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న 1400 మందికి పైగా అభ్యర్థులకు షూస్,ట్రాక్స్ పంపిణీ
- స్వయం ఉపాధి కోసం నిరుపేద యువతకు ఆర్థిక సహకారం

సుంకిరెడ్డి – ఐక్యత గ్రామీణ అభివృద్ధి

- ప్రతి పల్లెలో పేద ప్రజల సంక్షేమానికి సాయం
- పేదరికంతో గుడిసెల్లో గడుపుతున్న నిరుపేదలకు పూర్తి ఇంటి నిర్మాణాలు.
- ఆర్థిక సమస్యలతో మధ్యలో ఆగిన ఇంటి నిర్మాణాలకు ఆర్థిక సహాయం
- పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్ళకి ఆర్థిక తోడ్పాటు
- ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మద్దతు
- 160 కి పైగా దేవాలయాల నిర్మాణాలకు,అభివృద్ధికి విరాళాల అందజేత..
- 50 పైగా గ్రామాల్లో, తండాల్లో సొంత నిధులతో తాగునీటి సదుపాయాలు,మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటు
- గ్రామాల అభివృద్ధిలో బాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాలు
- ట్రాన్స్ఫార్మర్ లు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆర్థిక సహాయాలు
- 150 కి పైగా గ్రామాల్లో క్రీడ పోటీల నిర్వహణ, 600 పైగా క్రీడా సామాగ్రి అందజేత
- గ్రామీణ ప్రాంతాల్లో అంతరించి పోతున్న ప్రాచీన కళలకు జీవం పోస్తూ ఆర్థిక ప్రోత్సాహకాలు



మీ.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్
టాస్క్ సి.ఓ.ఓ.
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

యూడైస్ అప్డేట్ చేసుకోవాలి

కేశంపేట, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): యూడీఐసీ(యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)ని అప్డేట్ చేసుకోవాలని కేశంపేట ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెచ్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025-2026కు సంబంధించిన యూడీఐసీలో పాఠశాలల్లోని వనరులను నమోదు చేయించుకోవాలని సూచించారు. విద్యార్థుల వివరాలు రిజిష్టర్, ఆన్‌లైన్, ఆధార్‌లో ఒకే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల వివరాల్లో తప్పులుంటే సరిచేసుకోవాలని తెలిపారు. వీటి ఆధారంగానే ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందన్నారు.



శంషాబాద్ : శ్రీశారదా మందిరం పాఠశాలలో వందేమాతర గేయాన్ని చేస్తున్న విద్యార్థులు

మైసిగండిలో ఘనంగా పెద్ద రథోత్సవం

వైభవంగా కొనసాగుతున్న మైసమ్మ బ్రహ్మోత్సవాలు



రథాన్ని లాగుతున్న భక్తులు

కడ్తాల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మైసిగండి మైసమ్మ బ్రహ్మోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి పెద్ద రథోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. అయితే బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయానికి హిందువులతో పాటు ముస్లిం భక్తులు సైతం హాజరవుతున్నారు. జాతర మూడో రోజు శుక్రవారం అమ్మవారిని పట్టు వస్త్రాలు, బంగారు అభరణాలతో అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. అలాగే వేద పండితులు రాధాకృష్ణశర్మ పర్యవేక్షణలో సహస్ర చండీయాగం నిర్వహిస్తున్నారు. కర్నాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 145 మంది వేద బ్రహ్మణులతో యాగాన్ని నిర్వహిస్తున్నారు. మైసమ్మను ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత దర్శించుకున్నారు. పూజాకార్యక్రమాల్లో ఆలయ నిర్వాహకుడు భాస్కర్, తహసీల్దార్ ఆర్‌పీ.జ్యోతి, మాజీ సర్పంచ్‌లు శేఖర్‌గౌడ్, తులసీరామ్, నాయకులు జవహర్‌లాల్, యాదగిరి, బిచ్యాపాండు, సీత, అరుణ్, చంద్రయ్య, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

ప్రతీ పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలి

» కలెక్టర్ నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): వందేమాతర గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావన పెంపొందించడమేగాక, స్వాతంత్ర్య స్ఫూర్తిని తెలియజేస్తుందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మహాకవి బంకిమ్ చంద్రచటర్జీ ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, చంద్రారెడ్డి, డీఆర్వో సంగీతతో కలిసి ఆయన వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వందేమాతరంలోని ప్రతీ పదం దేశభక్తిని కలిగిస్తుందన్నారు. భారత దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతీ ఒక్కరు ఆ భావనను మనసులో నింపుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతీ పాఠశాలలో వందేమాతర గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత మరింత బలపడుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో వందేమాతర గీతాన్ని ఆలపిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

ఈవీఎం గోడౌన్ సందర్శన

రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను శుక్రవారం కలెక్టర్ సి.నారాయణరెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా గోడౌన్లకు వేసిన సీళ్లను పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన తీరును, పోలీస్ బందోబస్తు తీరును తనిఖీ చేశారు. ఆయన వెంట రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి, వేర్ హౌజింగ్ ఇన్‌చార్జి రాములు తదితరులున్నారు.

భూసర్వే ఫిర్యాదులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



మాట్లాడుతున్న చంద్రారెడ్డి

యాచారం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూముల సర్వేపై వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఏడీ సర్వే అధికారిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూసర్వే గురించి ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని తెలిసిందన్నారు. ల్యాండ్ సర్వేలపై వచ్చిన అనేక ఫిర్యాదులను పరిష్కరించకుండా ఉండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు గల కారణాలను సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయాలని సూచించారు. అనంతరం భూసర్వే గురించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదుదారులు అప్పీల్‌కు వెళ్లేందుకు అవకాశం కల్పించాలన్నారు.

వానరాలతో భయం.. భయం!


గ్రామాల్లో కోతుల బెడద

గ్రామాల్లో కోతుల బెడద పెరిగిపోయింది. గుంపులుగా సంచరిస్తూ జనాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా వెంటాడి దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. కర్ర లేకుండా ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఇళ్లలోకి చొరబడి సామాన్లను ఎత్తుకెళ్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీధుల్లో వెళ్లే వాహనదారులను వెంబడిస్తూ కరుస్తున్నాయి. కోతుల దాడిలో గాయపడినవారు ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. వానరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.



- గుంపులుగా వానరాల విహారం
- వెంటాడి కరుస్తుండటంతో జంకుతున్న జనం
- దాడుల్లో గాయపడుతున్న చిన్నారులు, వృద్ధులు
- చికిత్స కోసం ఆస్పత్రులకు పరుగు
- కోతుల నియంత్రణలో అధికారులు విఫలం
- తరిమేందుకు గ్రామస్తుల చందాలు

ఆదిభట్ల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పోల్కంపల్లిలో రెండు ఏళ్లుగా కోతుల బెడద తీవ్రంగా ఉంది. గుంపులుగా గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వృద్ధులు, చిన్నారులను వెంటాడి దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఇండ్లు, దుకాణాల్లో చొరబడి తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కోతుల భయానికి ఇళ్ల నుంచి జనం బయటకు రావాలంటే జంకుతున్నారు. చిన్నపిల్లలు రోడ్డు మీదకు వెళ్తే క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారనే నమ్మకం లేకుండా పోయింది. ఎక్కడ ఏ కోతి వచ్చి దాడి చేస్తుందా అని పెద్దలు హడలెత్తిపోతున్నారు. అంతేకాకుండా వాహనదారులను వెంటాడి మీదకు దూకి గాయపర్చుతున్నాయి. గ్రామాల్లో కోతుల సమస్యలను పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల దాడుల్లో రెండేళ్లలో పదిహేను మందికి పైగా గాయాలు కాగా, ఒక మహిళ మృతి చెందింది. ఎప్పుడు ఎవరి



మిగతా 6వ పేజీలో...

నిత్యం ఇబ్బందులు..



కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇండ్లలోకి చొరబడి వీరంగం సృష్టిస్తున్నాయి. వస్తువులను ఆగమాగం చేస్తున్నాయి. పగలు కూడా ఇంటి తలుపులు పెట్టుకోవాల్సి వస్తుంది. గుంపులుగా ఇళ్లపైన తిరుగుతున్నాయి. వాటిని తరిమే ప్రయత్నం చేస్తే దాడి చేస్తున్నాయి. చేతిలో కర్ర లేనిదే బయటకు రాలేకపోతున్నాం. అధికారులు పట్టించుకోని సమస్యను తీర్చాలి.

- చెరుకూరి రవీందర్, పోల్కంపల్లి

ఆదిభట్లకు రూ.7కోట్ల నిధులు మంజూరు

ఆదిభట్ల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆదిభట్ల మున్సిపల్ మౌలిక వసతుల కల్పనకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) రూ.7 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు వెచ్చించనున్నట్లు కమిషనర్ బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి కోసం 24 పనులకు ప్రణాళిక వేసి హెచ్ఎండీఏ అధికారులకు పంపించామని, 14 రకాల వివిధ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో సీసీ రోడ్లకు రూ.5.25 కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ. 1.75 కోట్లు కేటాయించినట్లు కమిషనర్ తెలిపారు.

ఉప్పొంగిన దేశభక్తి


మాడ్గుల : వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది


కందుకూరు : మండల కేంద్రంలో వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కె.గోపాల్, ఎంపీడీవో సరిత, డీటీ రాజు

వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లావ్యాప్తంగా శుక్రవారం సామూహిక వందేమాతరం గేయాలాపన నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల నాయకులు, అధికారులు, యువకులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంకిమ్‌చంద్ర ఛటర్జీ రాసిన గేయం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.


ఆమనగల్లు : వందేమాతరం సామూహిక గీతాలాపనలో విద్యార్థులు, నాయకులు, యువకులు


షాద్‌నగర్ అర్బన్ : విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న బీజేపీ నాయకులు


శంషాబాద్‌రూరల్ : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వందేమాతరం గేయాలాపనలో పోలీసులు


కేశంపేట : కొత్తపేట జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు


షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గేయం ఆలపిస్తున్న వైద్య సిబ్బంది


యాచారం : మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు

వానరాలతో భయం.. భయం!

(ఐదో పేజీ తరువాయి)

మీద దాడి చేస్తాయోనని వీధుల్లో భయంగా నడుస్తున్నామని ప్రజలు పేర్కొంటున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టింపేదీ?

పోల్కంపల్లి గ్రామంలో కోతులు బెడదతో రెండేళ్లుగా ప్రజలు స్వేచ్ఛగా తిరగలేకపోతున్నారు. పగలు సైతం తలుపులు పెట్టుకొని ఇళ్లలోనే గడపాల్సిన పరిస్థితి నెలకొంది. తలుపులు తెరిస్తే ఇళ్లలోకి కోతులు చొరబడి వృద్ధులు, చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయి. అలాగే సామాన్లను చిందరవందర చేస్తున్నాయి. కర్ర చేతిలో లేకుండా బయట అడుగు పెట్టలేని పరిస్థితి ఉందని గ్రామస్తులు అంటున్నారు. నెలక్రితం గ్రామానికి చెందిన బొడ్డు సుశీలమ్మ ఇంటి ఆరుబయట ఉండగా.. కోతుల గుంపు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. దీంతో ఆమెకు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. కోతుల దాడిలో గాయపడినవారు ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే కోతుల దాడిలో ప్రజల ప్రాణాలు పోతున్నా.. గాయపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. సమస్యను పరిష్కారానికి గ్రామ పంచాయతీ అధికారులు చొరవ చూపకపోవడంతో గ్రామస్తులే కోతుల నియంత్రణకు చందాలు వేసుకొని వాటిని అటవీ ప్రాంతం లో వదిలి వేయాలని నిర్ణయించుకున్నారు. ప్రతీ ఇంటికి రూ.300 చొప్పున డబ్బులు వసూలు చేసి కో తుల బెడద నియంత్రించాలని తీర్మానించుకున్నారు. దాతలు కూడా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.


ఇంటి ప్రహరీపై తిష్టవేసిన కోతులు


పోల్కంపల్లిలో రోడ్డుపై సంచరిస్తున్న కోతులు

ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు



కోతుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలు మార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. గ్రామంలో గుంపులుగా తిరుగుతూ దాడులు చేస్తున్నాయి. కోతుల దాడులు చాలామంది పిల్లలు గాయపడ్డారు. ఓ మహిళ కూడా మృతి చెందింది. అధికారులు పట్టించుకోకపోవడంతో చందాలు వేసుకొని కోతుల బెడదను తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాం.

- పి.జగన్, సీపీఎం నాయకుడు

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

ఆమనగల్లు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో నేడు(శనివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ బాలకృష్ణ, ఏఈ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. సబ్‌స్టేషన్‌లో ఏబీ స్విచ్ ఏర్పాటు, మరమ్మతుల నేపథ్యంలో సరఫరా ఉండదన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడర్‌లలో గల గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆమనగల్లు, ముర్తోజు పల్లి, జంగారెడ్డిపల్లి, మంగళపల్లి, చింతలపల్లి గ్రామాల పరిధిలో పరిశ్రమలకు కూడా సరఫరాలో అంతరాయం ఉంటుందనిన్నారు.

కందుకూరు పరిధిలో..

కందుకూరు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) గూడూరు 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గూడూరు. బండమీది గూడూరు, మాలగూడూరు, అన్నోజిగూడ, కటికపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

క్రైం కార్నర్

వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

కడ్తాల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మండలంలోని రావిచెడ్ గ్రామానికి చెందిన చిన్నయ్య(60) మృతిచెందాడు. కడ్తాల్ సీఐ గంగాధర్ తెలిపిన వివరాల మేరకు.. రావిచెడ్ గ్రామానికి చెందిన చిన్నయ్య కడ్తాల్ గ్రామంలోని శ్రీశైలం జాతీయ రహదారిపై ఉన్న సందర్శిని హోటల్ సమీపంలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. దాంతో చిన్నయ్య తలపై తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి సోదరుడి కుమారుడు మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చిన్నయ్య మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీసీ టీవీ కెమెరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మాడ్గుల, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): అందుగుల వాగు నుంచి శుక్రవారం ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అనుమతి పత్రాలు లేకపోవటంతో డ్రైవర్ పోతులపల్లి రాజు, ట్రాక్టర్ యజమాని మునుగొండ ఈదయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

కళాశాల బస్సును ఢీకొన్న మరో బస్సు

మొయినాబాద్ రూరల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఓ కళాశాల బస్సును మరో బస్సు వెనకాల నుంచి ఢీకొనడంతో వెనకాల బస్సులో ఉన్న విద్యార్థులకు, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్‌లోని ఎన్కేపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న జేబీఐటీఈ కళాశాలకు చెందిన బస్సు శుక్రవారం సాయంత్రం కళాశాల విద్యార్థులను ఎక్కించుకొని నగరంవైపు వెళ్తుండగా.. హిమాయత్ నగర్ చౌరస్తాకు రాగానే ముందు వెళ్తున్న అదే కాలేజీకి చెందిన మరో బస్సును ఢీకొనడంతో బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కాగా, ముందు వెళ్తున్న బస్సు ఆపకుండానే వెళ్లిపోయింది. వెనకాల నుంచి ఢీకొన్న బస్సులో విద్యార్థులకు, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, వేరే బస్సును రప్పించి విద్యార్థులను నగరంలోని వారివారి ఇళ్లకు పంపించారు.

షార్ట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం

శంషాబాద్ రూరల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధమైన సంఘటన శుక్రవారం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన డ్రైవర్ మహ్మద్ సద్దాం.. లారీ(టీఎస్ 05 యూటీ 4389)లో సజ్జల సీడ్స్ లోడ్‌ను మేడ్చల్ నుంచి కర్ణాటకకు తీసుకెళ్తున్నాడు. శంషాబాద్ మున్సిపల్ పరిధి కూరగాయల మార్కెట్ ఫ్లైఓవర్ మీదికి రాగానే లారీ ఇంజన్‌లో మంటలు వస్తున్నాయని బైకు మీద వెళ్తున్న ఓ వ్యక్తి డ్రైవర్‌కు తెలిపాడు. వెంటనే సద్దాం లారీ పక్కకు ఆపి ఫైర్ స్టేషన్‌కు సమాచారమిచ్చాడు. ఫైర్ సిబ్బంది వచ్చేలోపే లారీ ముందుభాగం పూర్తిగా కాలిపోయింది. సజ్జల విత్తనాలు సగం దగ్ధమైనట్లు డ్రైవర్ ఫిర్యాదు చేశాడు. షార్ట్‌సర్క్యూట్‌తోనే మంటలు వచ్చినట్లు పోలీసులు భావించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆధునిక పద్ధతులతో కూరగాయల సాగు మేలు


చౌదర్‌పల్లిలో టమాట తోటను పరిశీలిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

యాచారం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆధునిక పద్ధతులు పాటించి కూరగాయలు సాగుచేసి లాభాలు గడించాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బసవన్నప్ప, వెంకటరెడ్డిలు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో కూరగాయల తోటలను వారు సిబ్బందితో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఏవో రవినాథ్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


అధికారులు, గ్రామస్తులతో సమావేశమైన బృందం

ఇబ్రహీంపట్నం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం వచ్చిన కర్ణాటకకు చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎలిమినేడు, తులేకలాన్ గ్రామాలలో పర్యటించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న వివిధ పనుల గురించి ఆ బృందం తెలుసుకుంది. గ్రామాల్లో నర్సరీ, కమ్యూనిటీ ప్లాంటేషన్, రోడ్డు పక్కన నాటిన అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. మహిళా శక్తి, ఉపాధి భరోసా కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరై నిర్మిస్తున్న నాటు కోళ్ల షెడ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పల్లె ప్రకృతివనాలను సందర్శించారు. తులేకలాన్‌లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పండ్ల తోటల పెంపకం గురించి ఆరా తీశారు. ప్రోగ్రాం డైరెక్టర్ డా.జిలి కృష్ణలోహిదాస్, ఎన్ఐఆర్డీ నుంచి డా.అనురాధ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి అడిషనల్ డీఆర్డీవో సుభాషిని, ఏపీడీ చరణ్‌గౌతం, ఎంపీడీవో వెంకటమ్మ, ఏపీవో తిరుపతాచారి, ఈసీలు శ్వేత, రవికుమార్, ప్లాంటేషన్ మేనేజర్ సంధ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, రవీందర్ పాల్గొన్నారు.

‘అవగాహన లేకనే సబితారెడ్డిపై విమర్శలు’

కందుకూరు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిపై అవగాహన లేకనే బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై విమర్శలు చేస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, డి.చంద్రశేఖర్‌లు మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్ అధ్యక్షతన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సాంప్రదాయం, దేశభక్తి అంటూ చెప్పుకుంటున్న బీజేపీ నేతలు.. రోజురోజుకూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో, ప్రస్తుతం చేవెళ్ల ఎంపీగా ఉన్న విశ్వేశ్వర్‌రెడ్డి హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని తమ పార్టీ నేత కార్తీక్‌రెడ్డి ఆరోపించాడన్నారు. అయితే, మహేశ్వరం ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ కార్తీక్‌రెడ్డిని విమర్శించకుండా సబితాఇంద్రారెడ్డిని విమర్శించడం తగదన్నారు. రెండు పర్యాయాలు మహేశ్వరం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అందెల శ్రీరాములు యాదవ్ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల సమస్యల పట్ల స్పందించరని, కేవలం రాజకీయ దురుద్దేశంతో ఎమ్మెల్యే సబితారెడ్డిని విమర్శిస్తున్నట్లు ఆరోపించారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి అభివృద్ధికి ఐదేళ్ల క్రితం మంజూరు చేసిన నిధులు ఎక్కడికి వెళ్లాయని, నేటికీ రోడ్డు విస్తరణ పనులు ఎందుకు ప్రారంభించడం లేదన్నారు. జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేసేది కేంద్రమేనని బీజేపీ నేతలు తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పొట్టి ఆనంద్, డిల్లీ గణేష్, డి.జంగయ్య, సరికొండ వెంకటేష్‌గౌడ్, బర్కం వెంకటేష్, బొక్క దీక్షిత్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎడ్ల ఉదయ్‌కిరణ్, ఎస్.రాములు నాయక్ తదితరులున్నారు.

పట్లోళ్ల కుటుంబంపై విమర్శలు చేయడం మానుకోవాలి

చేవెళ్ల, నంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాజకీయ బిక్షపెట్టిన పట్లోళ్ల కుటుంబాన్ని విమర్శించే అర్హత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంకు లేదని బీఆర్ఎస్ చేవెళ్ల నియోజవర్గం మాజీ ఇన్‌చార్జి దేశమోళ్ల అంజనేయులు అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు పి.ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న రత్నంను రాజకీయాల్లోకి తీసుకొచ్చి జెడ్పీ చైర్మన్ చేసింది ఇంద్రారెడ్డియేనని గుర్తుచేశారు. ఆయన గతం మర్చిపోయి పట్లోళ్ల కుటుంబంపై విమర్శలు చేయడం మంచి పద్దతి కాదన్నారు. పట్లోళ్ల కుటుంబంపై కక్షపూరిత రాజకీయాలు చేయడం మంచి పద్దతి కాదన్నారు. మీర్జాగూడ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు చేతనైతే సహాయం చేయాలని, ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం, శవరాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

మంచాల/యాచారం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య మండిపడ్డారు. డీవైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ జెండాను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

కాగా, ఉచిత విద్య, ఉపాధి అవకాశాలపై యువజనుల పక్షాన సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని డైవైఎఫ్ఐ జాపాల అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మన్ అన్నాడు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంచాల మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. జాపాలలో డీవైఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కమిటీ సభ్యుడు ఆవుల వినోద్‌కుమార్, మాజీ ఎంపీటీసీ జగన్, ముత్తయ్య, జలందర్, పాండు, పాపిరెడ్డి, లెనిన్, చంద్రశేఖర్, సురేష్, సొప్పరి శ్యాం, ఆర్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

షాబాద్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అలీఫ్ సంస్థ డైరెక్టర్ రమ అన్నారు. శుక్రవారం మద్దూర్‌లో ఇండస్ట్రియల్ ఎక్స్‌పోజర్ టూర్ కార్యక్రమంలో భాగంగా 30మంది మహిళలకు జూట్ బ్యాగ్స్ తయారీ, ప్రింటింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టైలరింగ్, స్టామ్ ఐరన్ మెషిన్, ఎలాస్టిక్, చేపల పెంపకం, చిక్కీ, బిస్కెట్ తయారీ తయారీ వంటి వాటిపై అవగాహన కల్పించారు. వెల్‌స్పన్ ప్రతినిధులు సురేఖ, భద్రయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా సదర్

షాబాద్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుమ్మరిగూడలో గురువారం రాత్రి సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో దున్నపోతులను అందంగా తయారుచేసి పూజలు నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. యాదవ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

శంకర్‌పల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ మాజీ ఉపాధ్యక్షుడు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. దొంతాన్‌పల్లిలోగల ఇక్ఫాయ్ లా స్కూల్‌లో శుక్రవారం జరిగిన మోడల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ‘పర్యావరణ మార్పులు-స్థిర అభివృద్ధిపై దృష్టి’ అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పర్యావరణాభివృద్ధికి ఇక్ఫాయ్ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులు తమవంతుగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై వివరించారు. లా స్కూల్ అసిస్టెంట్ డీన్ ఎ.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇక్ఫాయ్ కళాశాల కృషిచేస్తోందన్నారు. డీవీఎన్ మూర్తి, శ్రీశెట్టి, హృదయ్‌తేజ్, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శశిధర్‌రెడ్డి

మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తలకొండపల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): రైతులకు మద్దతు ధర కల్పనకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఐకేపీ ఏపీడీ భోజప్ప, డీపీఎం నర్సింహ తెలిపారు. రైతులను మోసగిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలోని చుక్కాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏపీయం రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీసీలు దీప, శ్రీశైలం, రాములు, విజయలక్ష్మి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు మల్లమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు శిరీష, శివజ్యోతి, వీవోఏలు స్వప్న, విజయ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న భోజప్ప, నర్సింహ

సంక్షిప్తంగా..

కేశంపేట : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్దన్ రెడ్డి(పీవీఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతకుంటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందించారు. బీజేపీ నాయకులు పారేశ్ యాదవ్, అనెమోని శివశంకర్, రంజిత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట : చెరువు నుంచి వచ్చే వరద నీరు పోవడానికి కాలువ తీశాను తప్ప.. మురుగు నీరు పోవడానికి కాదని రైతు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సంతాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. తనపై ఉన్న రాజకీయ కక్షతోనే దళిత కాలనీలో నుంచి మురుగు నీరు పోవడానికి కాలువ తీశానని అసత్య ప్రచారం చేస్తూ గురువారం అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.

షాద్‌నగర్ రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలం కాంసాన్‌పల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ నరెందర్‌రెడ్డి ఉదారత చాటుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని నాగర్లగడ్డతాండకు చెందిన శంకర్ నాయక్ ఇటీవల ప్రమాదానికి గురైనాడు. వైద్య ఖర్చులకు శుక్రవారం రూ.10 వేలు నగదు అందించారు.

యాచారం : నాలుగు నెలలుగా వేతనాలందక ఇబ్బందుల పాలవుతున్నామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిసెంట్లు ఆందోళన చెందుతున్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు నెల వేతనం ఇంకా విడుదల చేయలేదని ఆవేదన చెందుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు వేతనాలందించాలని ఇటీవల ఎంపీడీవో రాధారాణికి వినతిపత్రం అందించడంతో పాటు జిల్లా అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ విషయమై జిల్లా డీఆర్డీవో అదనపు ప్రాజెక్టు అధికారి సుభాషిణిని ‘ఆంధ్రజ్యోతి’ వివరణ కోరగా.. సీఆర్డీకి నివేదించామని, వేతనాలు ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఇబ్రహీంపట్నం : విద్యార్థులు ఆలోచనలతో ముందుకు సాగుతూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాధిక, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శిక్షకుడు డా.పి.రవికుమార్ అన్నారు. ఇక్కడ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పారిశ్రామిక వేత్తలుగా ఎలా ఎదగాలి.. అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికసాయం ఎలా పొందాలనేది వివరించారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే అనుసరించాల్సిన పద్ధతులు, నైపుణ్యం పెంపొందించుకునే తీరును తెలిపారు.

వైద్యశిబిరం విజయవంతం

కొత్తూర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మక్తగూడలో కొత్తూర్ మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఐజీ ఆసుపత్రి వైద్యుల సమక్షంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. మక్తగూడతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వందలాది మంది తరలివచ్చారు. ఏఐజీ ఆసుపత్రి డాక్టర్లు డి.నాగేశ్వర్‌రావు, ఆనంద్, కులకర్ణిల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చారు. మందులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచులు కాట్న రాజు, రవినాయక్, మాజీ ఎంపీటీసీ మోడి దర్శన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18న మత్స్య కార్మిక సంఘం మహాసభలు

కడ్తాల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని మక్తమాదారం గ్రామంలోని యాట నర్సింహ ఫంక్షన్ హాలులో ఈనెల 18న తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం 8వ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ తెలిపారు. తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మత్స్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లాలో వెంటనే ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, లేని పక్షంలో సంఘాల ఖాతాల్లో నగదు జమ చేయాలని కోరారు. 25 సంవత్సరాలుగా మత్స్యకారుల సమస్యలపై పోరాడుతున్నట్లు ఆయన వివరించారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

యాచారం/మాడ్గుల, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలోని నందివనపర్తి ఉన్నత పాఠశాల, మాడ్గుల మండలం ఇర్విన్ జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం టీశాట్, జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వివిధ గ్రామాలలోని పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు.

ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

తలకొండపల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని పీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లిలో శుక్రవారం ఇళ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన భూమిపూజ నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి సహకారంతో ఇళ్లు మంజూరైన వారికి పత్రాలను అందించారు. నాయకులు మల్లేశ్, యాదగిరి, పోతుగంటి గణేశ్, పోచారం గిరేందర్‌రెడ్డి, పోతుగంటి మల్లేశ్, పురుషోత్తం, పోతుగంటి సురేశ్, మహేశ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

కేశంపేట, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): పాపిరెడ్డిగూడలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక చొరవతో గ్రామానికి మరిన్ని ఇళ్లు తీసుకవస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇంటి నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యదర్శి రాఘవేందర్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, మాజీ ఉప సర్పంచ్ సుందరయ్య, నర్సింలు, భిక్షపతి, శంకర్, శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బుతో సీసీ రోడ్ల నిర్మాణం

మొయినాబాద్ రూరల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామానికి సేవా చేయడమే తన లక్ష్యమని యువనాయకుడు షాపురం రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లిలో తన సొంత డబ్బులు దాదాపు రూ. 12 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డి, కుండె అంజయ్య, కాంత్‌రెడ్డి, చిన్నయ్యగారి సత్యనారాయణరెడ్డి, మల్లేష్, యాదగిరి, శ్రీశైలం, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న రాజు